- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

ఆదివారం
21-06-2026

సంపుటి : 01 సంచిక : 90 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 90 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha



## హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

- లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం
- హైడ్రాపై దుష్ప్రచారం తగదు
- మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ -20జూన్ (మహాప్రభ ).
హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని, కాని దుష్ప్రచారంతో అడ్డుకోరాదని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. శనివారం హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని

-మిగతా 3 లో

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

ఉరుములు, పిడుగులతో ముంచెత్తనున్న వానలు

- తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి చల్లబడనున్న వాతావరణం
- రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- హైదరాబాద్‌లో రాత్రి పూటమారనున్న వాతావరణం

హైదరాబాద్-20జూన్ (మహాప్రభ ).
తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రుతుపవనాలు ఎంట్రీ ఇచ్చినా, అక్కడక్కడ మాత్రమే వర్షాలు కురిశాయి.. అయితే, నేటి నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడనుంది, ఇరు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

-మిగతా 3 లో



# పాడి రైతుకు ప్రభుత్వం భరోసా



### తెలంగాణ పాడి పరిశ్రమను లాభసాటిగా మారుస్తాం

- 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు
- పాడి రైతులకు బకాయిలు లేని చెల్లింపులు
- లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్ -20జూన్ (మహాప్రభ ).
రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీనీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప

-మిగతా 3 లో




## టికెట్ లేకపోతే ఫైన్ డబుల్!.

- వచ్చే నెల1 నుంచి అమల్లోకి
- జరిమానాను రూ.250 నుంచి రూ500కు పెంచిన రైల్వే శాఖ

న్యూఢిల్లీ -20జూన్ (మహాప్రభ ).
టికెట్ లేకుండా రైలు ప్రయాణం చేస్తే ఇక నుంచి డబుల్ పెనాల్టీ కట్టాల్సిందే. రైల్వేశాఖ టికెట్ లేని ప్రయాణాలపై విధించిన ఫైన్‌ను రెట్టింపు చేసింది. ఇప్పటి వరకు రూ.250గా ఉంటే ఇప్పుడు రూ.500కు పెంచింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి రానున్నది. టికెట్ లేకుండా ప్రయాణిస్తే, వారు ప్రయాణం చేసిన దూరం వరకు అసలు టికెట్ ధరపై ఇక నుంచి రూ.500 చెల్లించాల్సిందే. ఒకవేళ ప్రయాణికుడు ఏ స్టేషన్‌లో ఎక్కాడో స్పష్టత లేకుంటే.. రైలు ప్రయాణం ప్రారంభమైన స్టేషన్ నుంచి ధర చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఇతరుల పేరుమీద టికెట్ బుక్ చేసుకుని ప్రయాణం చేస్తే ఆ టికెట్ చెల్లదు. ప్రయాణికుడు రూ.500 కట్టాలి.లేదంటే న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రయాణికులు లేదా చిరు వ్యాపారులు ఎవరైనా సరే అనుమతి లేకుండా రైళ్లలో, స్టేషన్లలో ఆహార పదార్థాలు అమ్మితే రూ.2 వేలు జరిమానా విధిస్తారు.

-మిగతా 3 లో



## బండి భగీరథకు ఊరట

- పోక్సో కేసులో వారం రోజుల మధ్యంతర బెయిల్..
- ఇంజనీరింగ్ పరీక్షలు రాసేందుకు అనుమతించిన మేడ్చల్-మల్కాజిగిరి కోర్టు

తెలంగాణ బ్యూరో :-20జూన్ (మహాప్రభ ).
పోక్సో కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న బండి భగీరథకు న్యాయస్థానంలో తాత్కాలిక ఊరట లభించింది. ఇంజనీరింగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మేడ్చల్-మల్కాజిగిరి కోర్టు ఆయనకు వారం రోజుల పాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కోర్టు నుంచి బెయిల్ ఉత్తర్వులు వెలువడటంతో శనివారం మధ్యాహ్నం భగిరథ చర్లపల్లి సెంట్రల్ జైలు

-మిగతా 3 లో





## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

- రైతుల ఖాతాల్లో రూ.18,880 కోట్లు జమ
- హుగ్లీ వేదికగా బటన్ నొక్కి నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ
- దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతు కుటుంబాలకు లబ్ధి
- ఏటా మూడు విడతల్లో రూ.6,000 పెట్టుబడి సాయం
- ఇ-కేవైసీ చేసుకున్న వారికే పీఎం కిసాన్ సొమ్ము

కోల్‌కతా -20జూన్ (మహాప్రభ ).
పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం-కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. కేందప్రభుత్వం 2019లో పీఎం-కిసాన్ పథకాన్ని

-మిగతా 3 లో

## హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేసిన ఇరాన్



- లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులే కారణమని వెల్లడి
- అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన కొద్దిరోజులకే కీలక నిర్ణయం
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించిందన్న ఇరాన్ మిలిటరీ
- శనివారం దక్షిణ లెబనాన్‌పై డ్రోన్ల దాడి.. ఇద్దరు పిల్లలు సహా 16 మంది మృతి
- దాడులు ఆపకుంటే మరిన్ని కఠిన చర్యలు తప్పవని ఇరాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ -20జూన్ (మహాప్రభ ).
ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. హోర్ముజ్ జలసంధిని మరోసారి మూసివేసింది. అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్ మళ్లీ హోర్ముజ్‌ను మూసేసింది. దీనికి కారణం ఇజ్రాయెల్. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడమే ఇందుకు కారణం. శనివారం కూడా దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడిచేసింది. అమెరికాతో కుదుర్చుకున్న శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఇజ్రాయెల్ దాడులు చేసినందుకే హోర్ముజ్‌ను మూసేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ జాయింట్ మిలిటరీ టాప్ కమాండ్ అయిన ఖతమ్ అల్ అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ప్రకటించింది.అంతేకాదు.. ఇజ్రాయెల్ చర్యలపై ఇది ప్రాథమిక స్పందన మాత్రమే అని, ఇకపై దాడులు ఆపకుంటే,

-మిగతా 3 లో

బెంగాల్‌లో ప్రజాధనాన్ని దోచుకున్న

## వారు జైలుకు వెళ్లాల్సిందే:



3

## అనర్హులను ఏరివేయడమే సర్ లక్ష్యం

అదే సందర్భంలో అర్హులకు అన్యాయం జరగనివ్వం

- ఒక వర్గం ఓట్లను తొలగిస్తారనేది అపోహ మాత్రమే
- కుల, మతాలకతీతంగా ఎన్యూమరేషన్ ఫారాల అందజేత
- ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలి
- మ్యాపింగ్ అయిన వారు ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

-హైదరాబాద్ -20జూన్ (మహాప్రభ ).
తెలంగాణ రాష్ట్రంలో అనర్హులను ఏరి వేయడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ లక్ష్యమని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాంను బీఎల్ఓ అందజేస్తారని తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమనీ.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏండ్లుగా రాష్ట్రంలో ఓటర్ జాబితా నవీకరణ జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారనీ, కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడానికే ఎన్నికల సంఘం సర్‌ను చేపట్టిందని చెప్పారు.

-మిగతా 3 లో






## కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుండి

- పంటలు కొనకుంటే నిలదీయండి
- బోనస్, రైతుబంధు ఏమైందో అడగండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆదిలాబాద్:-20జూన్ (మహాప్రభ ).
పంటలను కొనుగోలు చేయకపోతే రైతులు కాంగ్రెస్ నేతలను కాలర్ పట్టి నిలదీయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఏమైందో, రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదో అడగాలని సూచించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ కుటుంబాన్ని శనివారం కేటీఆర్ పరామర్శించారు. రూ. 3 లక్షల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం నేరడిగొండలో నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు సమస్యలను

-మిగతా 3 లో



## కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరో లేఖ

- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- హైదరాబాద్ మెట్రో రైల్ సమస్యల పరిష్కారానికి కేంద్రం జోక్యం కోరిన సీఎం
- సోమ, మంగళవారాల్లో ఢిల్లీ పర్యటనలో ఉండనున్న రేవంత్ రెడ్డి
- జూన్ 16న రాసిన లేఖలోని అంశాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్, రుణ ఒప్పందాలపై చర్చించడమే లక్ష్యం
- మెట్రో టేకోవర్, ఫేజ్ 2 ప్రతిపాదనల ప్రతులతో ఢిల్లీకి సీఎం
- సమావేశం ఏర్పాటు చేసి తనకు సమాచారం ఇవ్వాలని కిషన్‌రెడ్డికి కోరిన రేవంత్

హైదరాబాద్-20జూన్ (మహాప్రభ ).
మెట్రో ఫేజ్-2కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరో లేఖాస్త్రం సంధించారు. మెట్రో ఫేజ్-2, ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అంశాలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని సీఎం కిషన్ రెడ్డిని కోరారు. ఈమేరకు శనివారం సీఎం మరో లేఖ రాశారు. జూన్ 16న తాను రాసిన లేఖలో హైదరాబాద్ మెట్రో రైల్‌కు సంబంధించిన

-మిగతా 3 లో

## ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రుల సమావేశం





**తాడ్వాయి, జూన్ 20 (మహాప్రభ):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ.. గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ బడిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన బోధన అందించేలా స్కూల్ యాజమాన్యం, గ్రామ పాలకవర్గం కలిసి తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన, విద్యార్థుల ప్రతిభ పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప సర్పంచ్ చాకలి మహేష్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెంచుకోవాలని, తమ పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలిసి ప్రభుత్వ బడిని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం కన్కల్ గ్రామానికి చెందిన జంగం పవన్, పాలిటెక్నిక్ సైన్స్ కంప్యూటర్ విభాగంలో సీటు సాధించడంతో గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 4400 ర్యాంక్ సాధించి గ్రామానికి పేరు తీసుకువచ్చిన పవన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చాకలి మహేష్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలంతా సహకరించాలని స్కూల్ యాజమాన్యం కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**-7 వ్యక్తులు 21, 610 నగదు రూపాయలు 4 వాహనాలు 4 మొబైల్ ఫోన్ స్వాధీనం**



**గాంధారి జూన్ 20 (మహాప్రభ)** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోలీస్ స్టేషన్ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు రాంపూర్ గడ్డ అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి ముడుముక్కల పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. వెంటనే పోలీస్ సిబ్బంది దాడి నిర్వహించగా 7 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ.21,610 నగదు, 4 వాహనాలు 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ ఐ మహేందర్ తెలిపారు.

## పోతారం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం





**శివంపేట, జూన్ 20(మహాప్రభ):** పోతారం గ్రామంలో పుట్ట భారతి గారి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పుట్ట వినోద్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై గృహ యజమానురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుట్ట వినోద్ మహేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మన్నే సురేష్, గ్రామ పెద్దలు వడ్ల రాములు, పుట్ట కుమార్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గృహ యజమానురాలికి శుభాకాంక్షలు తెలిపారు.

### కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు జెండా పండుగ '



**దేవరకొండ జూన్ 20( మహా ప్రభ)** టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గం లో మరియు కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీలో దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి నేనావతి శివనాయక్ ఆధ్వర్యంలో జండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు రూప్సింగ్ నాయక్ నల్గొండ జిల్లా ఇన్చార్జి విక్రాంత్ రెడ్డి రాష్ట్ర అబ్జర్వర్ దేవేందర్ రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ బంజారా విభాగపు అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ జాగృతి విభాగం సీనియర్ నాయకులు మల్లయ్య నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి బాలునాయక్ మరియు కార్యకర్తలు మేధావులు నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం నుంచి చాలామంది యువకులు మేధావులు ఆశావహులు ఈ కార్యక్రమంలో పాల్గొని లకావత్ రూప్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది

## సమస్యలుంటే సంకోచించవద్దు..
# నేరుగా తెలియజేయండి.

**-యూనిఫామ్‌కు గౌరవం తీసుకొచ్చేలా విధులు నిర్వహించాలి.**
**-పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సంక్షేమంపై అదనపు ఎస్పీ ప్రత్యేక సూచనలు.**
**-పరేడ్ ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, ఐక్యత పెంపొందుతుంది: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్.**



**మెదక్ జిల్లా -20జూన్ (మహాప్రభ ).** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హైరార్కీ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, అధికారులు ఇచ్చే ఆదేశాలను ప్రతి పోలీసు సిబ్బంది విధిగా పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో కొన్నిసార్లు 10 నుంచి 12 గంటలపాటు పనిచేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు పరేడ్ ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యూనిఫామ్ అంటే కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది పోలీసు శాఖలోని యూనిఫార్మిటీ, క్రమశిక్షణ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది యూనిఫామ్‌కు ఉన్న గౌరవాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మహిపాల్ మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆయన లేని లోటును వారి కుటుంబానికి ఎవరూ భర్తీ చేయలేరన్నారు. ఇలాంటి అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రతి పోలీసు ఉద్యోగి శాలరీ ప్యాకేజీ సౌకర్యం కలిగిన బ్యాంకు ఖాతాను కలిగి ఉండేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా హోంగార్డు సిబ్బంది కూడా హెచ్‌డీఎఫ్‌సీ యాక్సిస్ బ్యాంకులు అందిస్తున్న శాలరీ ప్యాకేజీల్లో తమ ఖాతాలను మార్చుకోవాలని సూచించారు. ఈ ప్యాకేజీల ద్వారా లభించే ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు అనుకోని ప్రమాదాల సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. అదనపు ఎస్పీ పోలీసు సిబ్బందికి ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో మొదట కొంత లాభం వచ్చినట్లు చూపించి ఆకర్షిస్తారని, అనంతరం భారీ మొత్తంలో ఆర్థిక నష్టాలు ఎదురై తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా కొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య వంటి దురదృష్టకర నిర్ణయాలకు కూడా పాల్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని సూచించారు. అలాగే, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి నేరుగా తెలియజేయాలని అదనపు ఎస్పీ సూచించారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరేడ్‌లో డియస్పి ప్రసన్న కుమార్, ఆర్ఐ లు శైలెందర్, రామకృష్ణ, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**-4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటివరకుకొనుగోలు**
**-892.62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు.**
**-ఈ సంవత్సరం రబీ సీజన్లో సంవత్సరంలో 86,130 మంది రైతులకు ప్రయోజనం**
**-ముగింపు దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు.**
**-గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -20జూన్ (మహాప్రభ ).** రబి సీజన్ కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 01 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ వద్ద సేకరణ కోసం మొత్తం 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, గతంలో కంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు ముగింపు దశలో ఉన్నాయని జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2024-25సీజన్లో 3,20,000 మెట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు వేగంగా చెల్లింపులు జరిగాయని తెలిపారు. 2026 -2027 సంవత్సరం రబీ సీజన్లో 20-6-2026 వ తేదీ నాటికి జిల్లాలో 4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 892.62 కోట్ల రూపాయలు 86,130 రైతులకు మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు. గత సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్లో(01) లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నాయని రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. కలెక్టర్ స్పష్టం చేశారు.

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు.

**-కేంద్రం కోటాతోనే పరిమితం చేయడం రైతు వ్యతిరేక నిర్ణయం.**
**-రైతుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం..**
**-రైతుబంధు, రైతుబీమాతో రైతుకు భరోసా కల్పించాం..**
**-మాజి డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.**




**మెదక్ జిల్లా -20జూన్ (మహాప్రభ ).** తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయగా, ప్రస్తుతం రైతులను సంక్షోభంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతే కేంద్రబిందువుగాపాలన సాగిందని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకు పైగా జమ చేసి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తోందని ఆరోపించారు. గతంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామనడం అత్యంత బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని చెప్పారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి.ఉదయ్ కుమార్,జుబెర్ అహ్మద్, నాయకులు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, కిష్టయ్య,భీమరి. కిషోర్,పట్లోరి. రాజు,మోహన్ నాయక్,సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో గ్రామాలలో వికలాంగుల కమిటీలు.

**-జిల్లా అధ్యక్షురాలు స్వరూప.**



**మెదక్ జూన్ 20,(మహా ప్రభ)** మెదక్ హవేలీ ఘనపూర్ మండలంలోని ఘాజిరెడ్డిపల్లి, వాడి గ్రామాలలో శనివారం నాడు ఎంపీ ఆర్డీ ఆదేశాల మేరకు వికలాంగుల గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందని జిల్లా ఉప అధ్యక్షురాలు స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నిర్దేశించిన సమయం ప్రకారం వికలాంగుల హక్కుల గ్రామ కమిటీలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. గాజు రెడ్డి పల్లి గ్రామంలో అధ్యక్షుడిగా కాయితి పోచయ్య ఉపాధ్యక్షులుగా కల్వకుంట్ల వెంకయ్య కార్యదర్శిగా ఉప్పల పోచయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోగా. కార్యవర్గ సభ్యులుగా మహేష్ అరవింద్ యాదగిరి యాదయ్య లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వాడి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా బీరయ్యను నియమించడం జరిగిందన్నారు కళావతి బిక్షపతి రెడ్డి ఎల్లయ్య గ్రామ కమిటీలు సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వికలాంగులకు పెన్షన్ 4000 నుండి 6000 వరకు చెల్లించాలని వికలాంగుల కోటలో ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

మొదటి తరువాయి

స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో తమపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగనాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు. గుడిసెలు వేసిన చోట మీడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా? లేదా? పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేంచే విధంగా హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు.

## బండి భగీరథకు ఊరట


మొదటి తరువాయి



నుంచి విడుదలయ్యారు. భగీరథ ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్నారని, త్వరలో ఆయనకు పరీక్షలు ఉన్నాయని ఆయన తరఫు న్యాయవాదులు పిటిషన్ ద్వారా కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కోరారు. న్యాయవాదుల వాదనలు విన్న న్యాయమూర్తి, వాటిని పరిగణనలోకి తీసుకుని ఈనెల 26వ తేదీ వరకు భగీరథకు మధ్యంతర బెయిల్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే బెయిల్ కాలంలో న్యాయస్థానం విధించిన షరతులను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

మొదటి తరువాయి



వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండబోతోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వానలు కురుస్తాయి. తెలంగాణలో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగాం, కామారెడ్డి జిల్లాల్లో సాయంత్రం నుండి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో కూడా పగటిపూట ఎండ ఉన్నప్పటికీ.. రాత్రి సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే ముప్పు ఉందని వెదర్ రిపోర్ట్స్ చెబుతున్నాయి.

## టికెట్ లేకపోతే ఫైన్ డబుల్!.

మొదటి తరువాయి

రైళ్లు, రైల్వే స్టేషన్లలో భిక్షాటన నిషేధం. రైలు నిబంధనలు పదే పదే ఉల్లంఘిస్తే జైలుశిక్ష విధిస్తారు. మహిళలకు కేటాయించిన బెర్త్‌లు, కోచ్‌లలో పురుషులు కూర్చుంటే రూ.2500 జరిమానా విధిస్తారు. తోటి ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, దూషించినా భారీగా పెనాల్టీ వేస్తారు.

## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

మొదటి తరువాయి




ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్ధిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్ధిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ-కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ-కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

## పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

మొదటి తరువాయి

ఖముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశు సంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు.ల్గ÷తుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

## బెంగాల్‌లో ప్రజాధనాన్ని దోచుకున్న వారు జైలుకు వెళ్లాల్సిందే:




**కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్‌లో ఎవరైతే ప్రజాధనాన్ని దోచుకున్నారో వారు ఇప్పుడు దానిని తిరిగి ఇచ్చేసి జైలు శిక్షను అనుభవించాల్సి వస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో శనివారం జరిగిన పశ్చిమబెంగ దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు కలిగించడమే కాక, ఉద్యోగావకాశాల కోసం బెంగాల్ వదిలి వెళ్లాల్సిన దుస్థితిని కల్పించాయని అన్నారు.గత ప్రభుత్వాలు ఎలా పనిచేశాయో మనం కండ్లారా చూశాం. వారు బెంగాల్‌ను వెనుకబాటుతనంలోకి నెట్టేసి మహా నిర్గమన రాష్ట్రంగా మార్చేశారు' అని అన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రయత్నాలు ప్రారంభించిందని, ప్రస్తుతం బెంగాల్‌లో తాజాగా ఆశావహ దృక్పథం కనిపిస్తున్నదని అన్నారు.

## హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేసిన ఇరాన్

మొదటి తరువాయి

పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. దాడులు కొనసాగితే తీవ్ర పరిణామాలుంటాయని వార్నింగ్ ఇచ్చింది. ఈ నిర్ణయం ప్రపంచానికి షాకింగే. ముఖ్యంగా పశ్చిమాసియాపై ఇరాన్ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇరాన్ నిర్ణయంతో అక్కడి నౌకల కదలికలు నిలిచిపోయాయి. లెబనాన్‌పై శనివారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 16 మంది మరణించారు. వీరిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇంతకుముందే శుక్రవారం ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అటు అమెరికా, ఇరాన్ మధ్య, ఇటు లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ శనివారం డ్రోన్లతో దాడి చేయడం సంచలనంగా మారింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై అమెరికా కూడా అసహనం వ్యక్తం చేస్తోంది. శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా దాడులు చేయడాన్ని తప్పుబడుతోంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు కీలక సూచన చేశారు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నెతన్యాహు తనకు చాలా మంచి మిత్రుడు అని, అయితే, ఆయన చర్యలను అడ్డుకోక తప్పదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తాజాగా హోర్ముజ్‌ను మూసేస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయంపై అమెరికా ఎలా స్పందిస్తుందో చూడాలి.

## అనర్హులను ఏరివేయడమే సర్ లక్ష్యం

మొదటి తరువాయి

ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ లేదనీ, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులం, మతంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఓటర్ నమోదు ఫారం ఇస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

జులై 25 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం

జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి చెప్పారు. జులై 1న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కారం అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఈఆర్ఓ, బీఎల్ఓలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసినట్టు వెల్లడించారు. బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఓటరు నమోదు ఫారాలను అందజేస్తారనీ, అందులోని కాలాలన్నింటినీ పూరించి తిరిగి అందజేయాలన్నారు. బీఎల్ఓ ఇంటిని సందర్శించినప్పుడు ఇంటికి తాళం వేసి ఉంటే, కనీసం మూడు సార్లు సందర్శిస్తారని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఓటర్ నమోదు ఫారం అందజేయకుంటే వారు ఓటర్‌గా నమోదు కారని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించేందుకు భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అదికారులు కచ్చితంగా పాటించాలని ఆదేశించినట్టు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు స్వచ్ఛంద కార్యకర్తలతో సమన్వయం చేసుకుని పారదర్శకంగా నమోదు ప్రక్రియను చేపడతారని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో కనీసం వారానికి ఒకసారి సమీక్షా సమావేశాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.

**పూర్తి సమాచారం ఇవ్వని వారికి నోటీసులు**

బీఎల్ఓలు పంపిణీ చేసిన ఓటర్ నమోదు ఫారంలో పూర్తి సమాచారం పొందు పర్చని వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. వారి నుంచి వచ్చే సమాధానం ఆధారంగా నిబంధనల మేరకు వారి ఓటు నమోదుపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే నిర్దిష్ట సమయంలో నమోదు ఫారం సమర్పించలేని ఓటర్లు, క్లెయిమ్ లు, అభ్యంతరాల కాలంలో నిర్దేశిత ప్రకటన ఫారంతో పాటు ఫారం-6 సమర్పించి పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పూర్తి వివరాలు సమర్పించని ఓటర్ల విషయంలో ఈఆర్వో, ఏఈఆర్వోలు విచారణ చేస్తారని తెలిపారు.

?సర్ మ్యాపింగ్ తప్పని సరి కాదు

సర్ మ్యాపింగ్ తప్పని సరి కాదనీ, మ్యాపింగ్ అయిన వారు ఈసీ గుర్తించిన ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. ఓటర్ల పేరు లేదా తమ తల్లిదండ్రులు, తాత లేదా అమ్మమ్మ పేర్లు 2002 ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాలో ఉన్నట్లయితే వాటి వివరాల ఆధారంగా బీఎల్ఓ మ్యాపింగ్ చేస్తారని తెలిపారు. సర్‌లో నమోదు కాని వారు తమ స్థానికతను రుజువు చేసుకునేందుకు ఆధార్ కార్డు మినహా 11 గుర్తింపు కార్డులు చెల్లుబాటు అవుతాయని పేర్కొన్నారు. అందులో ఏదైనా ఒక కార్డును బీఎల్ఓకు సమర్పించాలని తెలిపారు.

?రాష్ట్రంలో సర్ షెడ్యూల్....

ఇంటింటి గణన....... జూన్ 25 నుంచి జులై 24 వరకు

ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ............ జులై 31

అభ్యంతరాల దాఖలు ....... జులై 31 నుంచి ఆగస్టు 08 వరకు

అభ్యంతరాల పరిష్కారం......... జులై 31 నుంచి ఆగస్టు 28 వరకు

తుది ఓటరు జాబితా ప్రచురణ.................. అక్టోబర్ 1

## కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుండి

మొదటి తరువాయి


విస్మరిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని వ్యాఖ్యానించారు. రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు కేంద్రం కోటా ప్రకారమే అని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. రైతుబంధు బకాయిలు, బోనస్, పంటల కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కొనుగోళ్లు పూర్తి చేసి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఈఆర్ పై అప్రమత్తంగా ఉండాలి

ఓటరు జాబితా ప్రక్షళన అంటూ చేపడుతున్న ఎస్ఈఆర్ ప్రక్రియపై అనేక అనుమానాలున్నాయని కేటీఆర్ అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల పేర్లు తొలగినట్లు ప్రచారం జరిగిందని, తెలంగాణలో కూడా అలాంటి పరిస్థితులు తలెత్తకుండా పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియలో ప్రతి బూత్ స్థాయిలో ఓటరు జాబితాను పరిశీలించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరో లేఖ

మొదటి తరువాయి



సమస్యలను ప్రస్తావించానని గుర్తుచేశారు. పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని, అందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరినట్టు తెలిపారు. సోమ, మంగళవారాల్లో తాను ఢిల్లీలో ఉంటానని, ఆ సమయంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు. మెట్రో టేకోవర్, ఐఎఫ్ఆర్సీతో రుణ ఒప్పందాలు, మెట్రో ఫేజ్ 2 ప్రతిపాధనల ప్రతులను కూడా తాను తీసుకువస్తానని సవాల్ విసిరారు. సమావేశం ఏర్పాటు చేసి తనకు సమాచారం ఇవ్వాలని ఆయన కిషన్‌రెడ్డిని కోరారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులు విద్య దోపిడీగా మారుతోందా.?

## ఇంద్రాపార్క్ మహావేదికలో లో ప్రైవేట్ స్కూల్ ఫీజులపై గళమెత్తిన నక్క రాజు

- **ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజులు తల్లిదండ్రులను ఆర్థికంగా కుంగదీస్తున్నాయి.**
- **అడ్మిషన్,ట్యూషన్,పుస్తకాలు, యూనిఫాం, రవాణా,డిజిటల్ క్లాసులు వంటి అదనపు ఛార్జీలు భారీగా పెరుగుతున్నాయి.?**
- **పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్పులు చేసి, పొదుపులు ఖర్చు చేసి ఫీజులు చెల్లించే పరిస్థితి ఏర్పడుతోంది.?**
- **మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై ఫీజుల భారం తీవ్ర ప్రభావం చూపుతోంది.?**
- **అధిక ఫీజుల కారణంగా విద్యార్థులు కూడా మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.?**
- **విద్యను లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉంది.?**




**హైదరాబాద్ - జూన్ 20 ( మహాప్రభ )**

**1). పిల్లల భవిష్యత్తు పేరుతో ప్రైవేట్ స్కూల్ ఫీజుల భారం**

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతారు. తమ అవసరాలను పక్కనబెట్టి, అప్పులు చేసి, పొదుపులను ఖర్చు చేసి అయినా పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరుకుంటారు. అయితే, ఆ తల్లిదండ్రుల ఆశలు, ఆర్థిక పరిస్థితులను కొంతమంది ప్రైవేట్ పాఠశాలలు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నాయన్న విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.

**2) పెరుగుతున్న స్కూల్ ఫీజులు తల్లిదండ్రులపై భారీ భారం**

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పుస్తకాల ఖర్చు, యూనిఫాం, రవాణా, డిజిటల్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, ప్రత్యేక శిక్షణ ఫీజు పేర్లతో తల్లిదండ్రులపై వేలల్లో, లక్షల్లో భారం మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.







**3). విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయన్న ఆందోళన**

ఒకప్పుడు విద్యాసంస్థలు విజ్ఞానానికి నిలయాలుగా ఉండేవి. ఇప్పుడు కొన్నిచోట్ల అవి కార్పొరేట్ వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్న అభిప్రాయం బలపడుతోంది. నాణ్యమైన విద్య పేరుతో అవసరానికి మించిన ఫీజులు వసూలు చేయడం, నిర్దిష్ట దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం, అదనపు ఛార్జీలతో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడం ఆందోళన కలిగించే అంశాలు.

**4) ఫీజుల భారం మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోంది**

ఫీజుల భారం కేవలం తల్లిదండ్రులపైనే కాదు, విద్యార్థులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. తమ చదువు కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. చదువుపై ఆసక్తి పెరగాల్సిన వయసులో, ఫీజుల భయం వారిని వెంటాడుతోంది.



**మహావేదికలో ఫీజులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న నక్క రాజు**

**5) విద్య సేవగా ఉండాలి... లాభదాయక వ్యాపారంగా కాదు**

నాణ్యమైన విద్య అందించడం ప్రతి పాఠశాల బాధ్యతే. కానీ విద్యను పూర్తిగా లాభదాయక వ్యాపారంగా మార్చడం సమాజానికి మంచిది కాదు. విద్య అనేది సేవా రంగం. పిల్లల భవిష్యత్తును పెట్టుబడిగా చూసే ధోరణికి అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది.







**6) స్కూల్ ఫీజుల నియంత్రణకు కఠిన నిబంధనలు అవసరం**

ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. ప్రతి పాఠశాల తమ ఫీజుల నిర్మాణాన్ని పారదర్శకంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రుల సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలి. ఫీజుల పెంపుపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి.

**7) విద్య అందరికీ అందుబాటులో ఉండాలి**

విద్య అందరికీ అందుబాటులో ఉండాలి. అది ధనికులకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి రాకూడదు. ఎందుకంటే ఒక దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది.

చివరగా, “విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. అది ధనికులకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి రాకూడదు. విద్య సేవగా ఉండాలి, వ్యాపారంగా కాదు అని నక్క రాజు స్పష్టం చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం

**-సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి తగినన్ని బస్సుల ఏర్పాటు**

**-సంస్థ వైస్ చైర్మన్ ు ఎండీ వై. నాగిరెడ్డి వెల్లడి**




**గాంధారి, జూన్ 20 (మహాప్రభ)**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గారి ఆదేశాల మేరకు, ఈ నెల 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబోయే నీట్ (చీజుజు) రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, తమ ఇళ్ల నుండి పరీక్షా కేంద్రాల వరకు, తిరిగి ఇంటికి చేరుకోవడానికి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక ఉచిత ప్రయాణ సదుపాయం సంస్థకు చెందిన ఏసీ సర్వీసులు మినహాయించి అన్ని బస్సులలో అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ఈ పరీక్షకు దాదాపు 73 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల మార్గాలలో తగినన్ని బస్సులను నడిపేందుకు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 21 వ తేది మొదటి సర్వీసు నుంచి అర్ధరాత్రి వరకు ఈ సదుపాయాన్ని అభ్యర్థులు వినియోగించుకోవచ్చని, ఏదైనా ఆటంకాలు ఎదురైనట్లయితే, టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040-2345 0033, 6815 3333 లలో సంప్రదించవచ్చంటూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షకు సకాలంలో చేరుకోవడానికి అభ్యర్థులు ప్లాన్ చేసుకోవాలని సూచిస్తూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ సంస్థ తరపున వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతిభ కు...ప్రోత్సహాం



**పాపన్నపేట, జూన్ 20 ( మహా ప్రభ)**

కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను కరణం శోభమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున డా.కరణం గోపాల్ కిషన్ రావు గారి చేతుల మీదుగా శనివారం ప్రధానం చేయడం జరిగింది. ప్రథమ బహుమతి అవినాష్ కి రూ.10.000 రూపాయలు మరియు ద్వితీయ బహుమతి దుర్గా ప్రసాద్ కి రూ. 5.000 రూపాయలు ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కరణం అనంత్ రావు గారు,సర్పంచ్ పద్మా జగన్ ,ప్రధానోపాధ్యాయులు భూజాత,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




అధికార యంత్రాంగంతో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం.

**దేవరకొండ జూన్ 20( మహా ప్రభ)**
దేవరకొండ మండలంలోని సభావట్ తండా మరియు ధర్మతండా గ్రామాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికార యంత్రాంగంతో కలిసి "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన "మంచినీటి బోరును ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ప్రారంభించారు." గ్రామ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదే గ్రామపంచాయతీ ధర్మ తండాలో ఎల్ఈడి లైట్లు ప్రారంభి, అధికారులు ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చెట్లను నాటడం జరిగింది. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తదుపరి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల పార్టీ నాయకులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వన మహోత్సవం" కొత్త బస్టాండ్ లో మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**దేవరకొండ జూన్ 20( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరమని, అవి ప్రాణవాయువును అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వైపరీత్యాలను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంతో చేపడుతున్న పచ్చదనం పెంపు కార్యక్రమాలకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

# తెలంగాణ బీజేపీ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్‌గా వనం సుజాత నియామకం



**దేవరకొండ డివిజన్ జూన్ 20( మహాప్రభ )**
తెలంగాణ రాష్ట్ర ధార్మిక సెల్ జైంట్ కన్వీనర్ నల్లగొండ జిల్లా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ వనం సుజాత నియమాకం భారతీయ జనతా పార్టీ బి జె పి తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్లు, జిల్లా కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు జిల్లా జాయింట్ కన్వీనర్ల నియామకాలకు రాష్ట్ర పార్టీ నాయకత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. గౌరవంగా నాకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ (ధార్మిక) జాయింట్ కన్వీనర్ బాధ్యతలను అప్పగించి, పార్టీకి మరియు దేశానికి సేవ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు బీజేపీ రాష్ట్ర అగ్ర నాయకత్వానికి, అలాగే ఎండోమెంట్ సెల్ రాష్ట్ర నాయకత్వానికి, ఎండోమెంట్ సెల్ రాష్ట కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ , కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ , రాష్ట్ర మరియు జిల్లా కమిటీ, నూతన కమిటీ సభ్యులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సందర్భంగా కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేస్తూ స్పష్టం చేసిన ముఖ్యమైన అంశాలు దేవాలయాల పరిరక్షణ: తెలంగాణలోని పురాతన దేవాలయాల సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడటంతో పాటు, ఆలయ భూములు మరియు ఆస్తుల పరిరక్షణకు ఎండోమెంట్ సెల్ పూర్తిగా కట్టుబడి ఉంటుంది.
**నిరంతర కార్యక్రమాలు:** ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్విఘ్నంగా నిర్వహిస్తాం.అహర్నిశల శ్రమ: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తెలంగాణలో కమలం గుర్తును విజయతీరాలకు చేర్చడానికి, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడతాం. 2028/29 లక్ష్యం: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నరపరాజు సమర్ధవంతమైన నాయకత్వంలో, రాబోయే 2028/29 ఎన్నికలలో తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించి తీరుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం.

# రెండు వర్గాల మధ్య ఘర్షణ

-శాంతి భద్రతను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ

**గాంధారి జూన్ 20 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నేరల్ తండా గ్రామంలో గాంధారి పోలీస్ స్టేషన్ ఎస్సై మహేందర్ వివరాల ప్రకారం భూమి సంబంధిత వివాదం నేపథ్యంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న విషయం పై గాంధారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ ఘటనలో జాలం సింగ్ వర్గం, బాల్ సింగ్ వర్గానికి చెందిన వ్యక్తులు పరస్పరం గొడవకు దిగినట్లు ఫిర్యాదులు అందడంతో ఇరు వర్గాలపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ప్రాథమిక విచారణ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని,



శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ వివాదాలు, ఇతర వ్యక్తిగత తగాదాల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని, గొడవలు, దాడులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ మహేందర్ హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఎలాంటి వివాదాలు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని పేర్కొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ అమలు చేయాలి

-ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి
-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**దేవరకొండ జూన్ 20( మహా ప్రభ)**
ప్రవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, వాటిని వెంటనే నియంత్రించాలి బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు.శనివారం బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది, కానీ ప్రవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు అని ఆయన ఆరోపించారు. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది అని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటినికూడా వెంటనే పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, ఎస్.కే. జమీర్ బాబా, పంది హరికృష్ణ, బత్తుల ఆంజనేయులు, కొర్ర రాజేష్,రాఖీ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ముస్లిం కమ్యూనిటీతో అవగాహన సమావేశం



**తూప్రాన్, జూన్ 20(మహాప్రభ)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై శు క్రవారంతూప్రాన్ పట్టణంలోని జామా మసీదు వద్దశుక్రవారంఅవగాహన సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 25 నుంచి ఇంటింటి ఓటర్ల సర్వేతో పాటు ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సెల్ఫ్ మ్యాపింగ్, యాడ్ ప్రొజినీ, సెల్ఫ్ ప్రొజినీ వంటి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహించే సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు, కమ్యూనిటీ ప్రతినిధులు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, మసీదు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండ 9 వార్డ్ హనుమాన్ నగర్ పనులు చేపడుతున్న కౌన్సిలర్.



**దేవరకొండ డివిజన్ జూన్ 20( మహాప్రభ)**
దేవరకొండ 9వ వార్డు కౌన్సిలర్స్ ముత్యాల రవికుమార్ యాదవ్ పిచ్చి మొక్కలు చెత్త చేదారం మరమ్మత్ కరెంటు వీధిలైట్లు పనులు చేపట్టారు . 9 వార్డ్ కౌన్సిలర్ ముత్యాల రవికుమార్ యాదవ్ నేరుగా మున్సిపల్ సిబ్బందితో చర్యలు వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది, గుండాల వెంకట్ యాదవ్, ఉన్నారు

# అర్కేలలో ఆర్థికసాయం అందజేత



**పాపన్నపేట, జూన్ 20 ( మహా ప్రభ )**
అర్కెల గ్రామానికి చెందిన పెద్ది బాలమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శు క్రవారం మరణించింది. భారాస మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పార్టీ శ్రేణుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. అర్కేల గ్రామ పార్టీ నాయకులు,గ్రామస్తులు రూ. 5 వేలు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. మొత్తం రూ. 10 వేల ఆర్థిక సాయం కుటుంబానికి అందింది. ఈసందర్బంగా కుమ్మరి బసవరాజ్,హరికాంత్,కృష్ణ,కుమ్మరి రాములు,ముచ్చ రామలింగం,ఎల్లంపల్లి రవి,కుమ్మరి అంజి,యాదయ్య,ఎల్లపంల్లి మల్లేశం తదితరులు ఉన్నారు.

## రామాయంపేటలో జొన్నల కొనుగోలుపై రైతుల రాస్తారోకో



**రామాయంపేట జూన్ 20 మహా ప్రభ**
రామాయంపేట మండల కేంద్రంలో జనరల్ రైతులు రోడ్డుపైకి వచ్చి వస్తారోకో చేపట్టారు. జొన్నల కొనుగోలు విషయంలో అధికారులు. నాణ్యత ప్రమాణాల పేరుతో. రెండు లారీల జొన్నలు తిరస్కరించడంతో రైతులు ఆందోళనకు దిగారు. జొన్నలలో మట్టి శాతం ఎక్కువ ఉందంటూ కొనుగోలుకు నిరాకరిస్తున్నారని వారు తెలిపారు .ఇలాంటి శత్రువులు లేకుండ వెంటనే తమ పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బి టాయించారు.

## నీట మునిగి వ్యక్తి మృతి...

**పాపన్నపేట జూన్20( మహా ప్రభ )**

ప్రమాదవశాత్తూ చెరువులో నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా...యూసుఫ్ పేట గ్రామానికి చెందిన నర్ర రాములు(48) వ్యవసాయంతో పాటు చేపలు పడుతూ జీవితం గడుపుతున్నాడు.ఈనెల 18న చేపలు పట్టేందుకు వెళ్తున్నానని చెప్పి వలలు తీసుకొని ఇంటి నుంచి గ్రామంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లాడు.చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల గాలించారు.శుక్రవారం చెరువు కట్ట మీద అతని బట్టలు, చెప్పులు, ఫోన్ కనిపించడంతో గజఈత గాళ్ళతో గాలించగా రాత్రి సమయంలో మృతదేహం లభ్యమైంది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రామాయంపేటలో జొన్నల కొనుగోలుపై రైతుల రాస్తారోకో



**రామాయంపేట జూన్ 20 మహా ప్రభ**
రామాయంపేట మండల కేంద్రంలో జనరల్ రైతులు రోడ్డుపైకి వచ్చి వస్తారోకో చేపట్టారు. జొన్నల కొనుగోలు విషయంలో అధికారులు. నాణ్యత ప్రమాణాల పేరుతో. రెండు లారీల జొన్నలు తిరస్కరించడంతో రైతులు ఆందోళనకు దిగారు. జొన్నలలో మట్టి శాతం ఎక్కువ ఉందంటూ కొనుగోలుకు నిరాకరిస్తున్నారని వారు తెలిపారు .ఇలాంటి శత్రువులు లేకుండ వెంటనే తమ పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బి టాయించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య




**గాంధారి- జూన్20 (మహాప్రభ)**
గాంధారి మండలం గుర్జల్ గ్రామానికి చెందిన పోచయ్య వయస్సు 60 సం" కనిపించడం లేదు. విషయమై తేదీ 19-06-2026 నాడు గాంధారి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. శనివారం రోజున బ్రాహ్మణపల్లి అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు పోచయ్యగా గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని శవపంచనామా మరియు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ ఐ మహేందర్ వివరాలు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడాని అరికట్టాలి.

- సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.
-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ వినతి పత్రం అందజేయుట.




**దేవరకొండ జూన్ 20( మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ ప్రైవేట్ పాఠశాలల, కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడానికి అరికట్టాలని మరియు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్మడం నివారించాలని ఎంఈఓ మాతృ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు అత్యధిక ధరలకు విక్రయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ ప్రాంతం మారుమూల ప్రాంతం కావడం వల్ల బిసి,ఎస్సి, ఎస్టీ,మైనార్టీ విద్యార్థులు అత్యధిక భాగం పేదవారుగా పేద విద్యార్థులుగా ఉండడం వల్ల వీరి నుంచి ప్రైవేట్ యాజమాన్యాలు అత్యధిక ఫీజులను వసూలు చేయడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యేటువంటి అవకాశం ఏర్పడుతుంది ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ అత్యధిక ఫీజులు వసూలు చేయకుండా అరికట్టే బాధ్యత మండల విద్యాధికారులకు మరియు ప్రభుత్వానికి ఉంది. తక్షణమే ప్రభుత్వం ఫీజు నియంత్రణ విషయంలో స్పందించి సర్కులర్ జారీ చేసి ప్రభుత్వాలు నియంత్రించే విధంగా చూడాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున అన్ని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి ఆందోళన చేపట్టి ఫీజుల నియంత్రణ జరిగేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్, అప్పం వీరయ్య, మునిని వీరయ్య, భీమగోని శివగౌడ్, నటవ సుధాకర్, మునగాల గణేష్, యాదయ్య చారి, హరి తరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో యూరియా అందించాలి

**దేవరకొండ జూన్ 20 ( మహాప్రభ )**
రాబోయే వానకాలం (ఖరీఫ్) సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దేవరకొండ నియోజకవర్గంలోని రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు మరియు ఇతర వ్యవసాయ అవసరాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో ఎరువుల లభ్యత, నిల్వలు మరియు సరఫరా వ్యవస్థపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతాంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతులు సాగు పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అన్ని మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.



**ముందస్తు నిల్వలు:**
నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పి.సి.సి. ఎస్.), రైతు సేవా కేంద్రాలు మరియు ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల డీలర్ల వద్ద సరిపడా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు:**
వానకాలం సాగు పనులు ప్రారంభమైన తర్వాత ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రతి గ్రామంలోని రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు:**
ఎరువులను అక్రమంగా నిల్వ ఉంచడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాంటి అక్రమాలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు.

**నిరంతర పర్యవేక్షణ:**
ఎరువుల నిల్వలు, పంపిణీ మరియు విక్రయాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.
రైతులకు అవసరమైన వ్యవసాయ వనరులు సకాలంలో అందించడం ప్రభుత్వ బాధ్యత అని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# రాయల్ ఎన్ఫీల్డ్ సర్వీస్ సెంటర్‌లో వినియోగదారుల ఆవేదన

**అధిక ఛార్జీలు, నాసిరకం సేవలపై ఫిర్యాదులు**





**హైదరాబాద్, జూన్ 20:( మహాప్రభ)**
ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ రాయల్ ఎన్ఫీల్డ్ సర్వీస్ సెంటర్లలో వినియోగదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేసినప్పటికీ, సరైన సర్వీస్ మరియు కస్టమర్ సపోర్ట్ అందడం లేదని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ సెంటర్ల వద్ద వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిపివేయబడిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వీస్ కోసం వచ్చిన వినియోగదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, వాహన సమస్యలను సిబ్బంది సరిగా వినడం లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సర్వీస్ పూర్తయిన తర్వాత కూడా కొన్ని సాంకేతిక సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని కస్టమర్లు చెబుతున్నారు. వినియోగదారుల ప్రకారం, సాధారణ సర్వీస్‌కే సుమారు ?5,000 వరకు ఖర్చు అవుతున్నప్పటికీ, ఆ స్థాయిలో సేవల నాణ్యత కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ, సకాలంలో వాహనాలను డెలివరీ చేయడం లేదని, ఫిర్యాదులకు తగిన స్పందన లేకపోవడం వల్ల మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. "లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనుగోలు చేశాం. కానీ సర్వీస్ సెంటర్‌లో మా సమస్యలను పట్టించుకోవడం లేదు. అధిక మొత్తంలో డబ్బులు చెల్లించినా ఆశించిన స్థాయిలో సేవలు అందడం లేదు" అని ఒక వినియోగదారు వాపోయారు. వినియోగదారులు రాయల్ ఎన్ఫీల్డ్ యాజమాన్యం ఈ సమస్యలపై దృష్టి సారించి, సర్వీస్ నాణ్యతను మెరుగుపరచాలని, కస్టమర్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సర్వీస్ సెంటర్లలో సిబ్బంది సంఖ్య పెంచడం, పారదర్శక బిల్లింగ్ విధానం అమలు చేయడం, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియా వేదికలలో కూడా చర్చనీయాంశంగా మారుతోంది. సంబంధిత అధికారులు మరియు సంస్థ యాజమాన్యం స్పందించి వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది.

# కొత్తపేట డివిజన్‌లో తాగునీటి, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి వాటర్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసిన నాయకోటి పవన్ కుమార్.




**కొత్తపేట 20 జూన్ (మహాప్రభ)**
కొత్తపేట డివిజన్ పరిధిలోని మారుతి నగర్, సత్యనగర్, శ్రీ రామలింగేశ్వర కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి కొరత మరియు డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యల పరిష్కారం కోసం కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ మల్కాజిగిరి వాటర్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతి నగర్ మరియు సమీప కాలనీల్లో తాగునీటి సరఫరా తక్కువ ఒత్తిడితో లో ప్రెషర్ జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు స్థానిక కుటుంబాలు రోజువారీ అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, పాత డ్రైనేజీ పైపులైన్లు ప్రస్తుతం పెరిగిన జనాభా అవసరాలకు సరిపోకపోవడంతో తరచూ డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోందని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కొత్త డ్రైనేజీ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు పాత డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి మరియు పారిశుద్ధ్య సమస్యలను అత్యవసరంగా పరిగణించి వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని వాటర్ బోర్డు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ఆర్కేపురం మాజీ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి , కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## 2% పెరగనున్న కియా కార్ల ధరలు.. జూలై 1 నుంచి అమల్లోకి



మారుతి సుజుకి, హ్యుందాయ్ తర్వాత కియా ఇండియా కూడా తమ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. జూలై 1, 2026 నుంచి కియా కంపెనీకి చెందిన అన్ని మోడళ్ల ధరలు గరిష్ఠంగా 2 శాతం వరకు పెరగనున్నాయి. ముడి పదార్థాల ధరలు, ఉత్పత్తి వ్యయాలు, నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కియా ఇండియా సంస్థ వెల్లడించింది. ఈ ధరల పెంపు సోనెట్, సిరోస్, సెల్టోస్, కేరెన్స్, కేరెన్స్ క్లావిస్, కార్నివాల్, EV6, EV9 వంటి అన్ని మోడళ్లకు వర్తిస్తుంది. ఇటీవల ఆటోమొబైల్ రంగంలో అనేక కంపెనీలు ఇన్‌పుట్ ఖర్చులు, రవాణా వ్యయాలు పెరగడంతో ధరల సవరణలు చేపడుతున్నాయి.


## మళ్లీ చమురు, గ్యాస్ కొరత!



ఇరాన్ హోర్ముజ్ జలసంధి మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఆందోళనలు నెలకొన్నాయి. ప్రపంచ చమురు, సహజవాయు రవాణాలో కీలకమైన ఈ జలసంధి మూసివేత వల్ల సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత్ సహా అనేక దేశాలు గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు, గ్యాస్ దిగుమతుల కోసం ఈ మార్గంపైనే ఆధారపడుతున్నాయి. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగవచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుండగా, ఇంధన సరఫరాపై తక్షణ ప్రభావం లేకుండా చర్యలు తీసుకునే అవకాశముంది.

## గోల్డ్ ప్రియులకు బ్యాడ్ న్యూస్.. మళ్లీ పెరిగిన ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే..?

బంగారం ధరలు తారుమారయ్యాయి. గంటల వ్యవధిలోనే సీన్ రివర్స్ అయింది. గత కొద్ది రోజులుగా గోల్డ్ రేట్లు పడిపోతుండగా.. ఇప్పుడు తగ్గుదలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. ధరలు ఒక్కరోజులోనే పెరిగి షాకిచ్చాయి. దీంతో కొనుగోలుదారులు నిరాశ చెందుతున్నారు. ఈ పెరుగుదల తర్వాత శనివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,080 వద్ద కొనసాగుతోండగా.. ఇవాళ రూ.220 పెరిగింది. 22 క్యారెట్ల రేటు రూ.1,33,900గా ఉండగా.. నేడు రూ.200 పెరుగుదల నమోదు చేసింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,46,080 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,900గా ఉందిఇక చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,370 వద్ద ట్రేడవుతోండగా.. శనివారం రూ.330 పెరిగిందని చెప్పవచ్చు. ఇక 22



క్యారెట్ల ధర రూ.1,36,000గా ఉండగా.. నేడు రూ.300 మేర పెరిగింది. బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,46,080 వద్ద ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,33,900 వద్ద కొనసాగుతోంది. అటు దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల ధర రూ.1,46,230 వద్ద ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,34,050గా ఉంది. అటు సిల్వర్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ రూ.2.55 లక్షలు పలుకుతోంది. చెన్నైలో కూడా రూ.2.55 లక్షలుగా ఉండగా.. బెంగళూరులో రూ.2.50 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇక ఢిల్లీలో కేజీ సిల్వర్ రూ.2.50 లక్షలుగా ఉంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన గోల్డ్ రేట్లపై ప్రభావితం చూపిస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరడంతో గోల్డ్ రేట్లలో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింతగా పెరుగుతాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మరి రానున్న రోజుల్లో ఇదే పెరుగుదల కొనసాగుతుందా.. లేదా పెరుగుతుందా అనేది చూడాలి.

## 37,700 కోట్ల జియో ఐపీవో.. దేశంలోనే అతిపెద్ద ఐపీవోగా రికార్డు!

**న్యూఢిల్లీ,**
నిన్న ఎన్ఎస్ఈ రూ.30,000 కోట్లు.. నేడు జియో ప్లాట్‌ఫామ్స్ 37,700 కోట్లు. దేశీయ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ వద్దకు బ్యాక్‌టుబ్యాక్ మెగా ఐపీవోలు క్యూ కట్టాయి. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం సెబీకి డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది.దాదాపు రూ.37,700 కోట్ల (4 బిలియన్ డాలర్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా ఇది వస్తున్నది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే ఇదే అతిపెద్ద ఐపీవోగా నిలువబోతున్నది. ప్రస్తు తం హ్యుందాయ్ మోటర్ రూ.37,700 కోట్ల (4 బిలియన్ డాలర్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా ఇది వస్తున్నది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే ఇదే అతిపెద్ద ఐపీవోగా నిలువబోతున్నది. ప్రస్తుతం హ్యుందాయ్ మోటర్



రూ.27,870 కోట్ల ఐపీవోదే రికార్డు. జియో ఐపీవో వస్తే ఇది చెరిగిపోనున్నది. ఇక ఈ పబ్లిక్ ఇష్యూ సందర్భంగా 27 కోట్లదాకా ఫ్రెష్ షేర్లను ఆఫర్ చేయనున్నారు. ఇది జియోలో 2.9 శాతం వాటాకు సమానం. జియోను దాదాపు 137 బిలియన్ డాలర్లుగా లెక్కించి ఈ ఐపీవోను తెస్తున్నారు. ఇక సమీకరించిన నిధుల్లో రూ.27,500 కోట్లను బకాయిలను చెల్లించడానికే వినియోగించనున్నారని సమాచారం.

## ఇంగ్లండ్ పర్యటనకు పాండ్యా దూరం..

### 'నేను రెఢీ' అంటున్న కోహ్లీ..!

భారత స్టార్ బ్యాటర్ హార్దిక్ పాండ్యా వరసగా మరో సిరీస్‌కు దూరం కానున్నాడు. ఐపీఎల్ 19వ సీజన్‌లో వెన్నునొప్పితో ఇబ్బంది పడిన పాండ్యా.. అఫ్గనిస్థాన్‌తో వన్డేలకు అందుబాటులో లేడు. త్వరలో ఇంగ్లండ్ తో వన్డే సిరీస్‌కు సైతం ఆ పేస్ ఆల్‌రౌండర్ అందుబాటులో ఉండడం లేదు. అందుకు కారణం 50 ఓవర్ల ఫార్మాట్‌కు అవసరమైన ఫిట్‌నెస్ సాధించకపోవడమేనని సమాచారం. టీమిండియాకు తీపికబురు ఏంటంటే.. విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ సిరీస్‌లో ఆడే అవకాశాలున్నాయి.ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు కీలక ఆటగాడైన హార్దిక్ పాండ్యా సేవల్ని కోల్పోనుంది. 19వ సీజన్ ఐపీఎల్‌లో వెన్ను నొప్పితో ఇబ్బందిపడిన పాండ్యా.. సీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్నాడు. ఈమధ్యే ఫిట్‌నెస్, బౌలింగ్ పరీక్ష నిర్వహించగా అతడు నిర్దేశించిన ప్రమాణాలు అందుకోలేదు.



బౌలింగ్ భారం పడుతున్నందున పాండ్యా కోలుకునేందుకు మరింత సమయం పట్టనుందని సీఓఏ చెబుతోంది.మరోవైపు.. ఐపీఎల్ 19వ సీజన్‌లో తొడ కండరాల గాయంతో బాధ పడిన విరాట్ కోహ్లీ వేగంగా కోలుకుంటున్నాడు. అఫ్గనిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన రన్ మెషిన్ ఇంగ్లండ్ సిరీస్ లక్ష్యంగా సన్నద్ధమవుతున్నాడు. 'కుడి తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడుతున్న విరాట్ కోహ్లీ వేగంగా కోలుకుంటున్నాడు. లండన్‌లో అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బృందం పర్యవేక్షించింది. ప్రస్తుతం రిహాబిలిటేషన్‌లో ఉన్న కోహ్లీ.. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అవకాశాలు మెరుగవుతున్నాయి' అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డేల్లోనే కొనసాగుతున్న విరాట్ జూన్ 22న బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరనున్నాడు. అక్కడ రిహాబిలిటేషన్‌లో ఫిట్‌నెస్ చాటుకుంటే ఇంగ్లండ్ పర్యటనకు కోహ్లీ వెళ్లడం పక్కా. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ఆడాలనుకుంటున్న కోహ్లీకి ఈ సిరీస్ కీలకం కానుంది. జూలై 14 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్యమూడు వన్డేల సిరీస్ జరుగనుంది.

## 14000 పరుగుల క్లబ్‌లోకి జో రూట్

న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (15,921) తర్వాత ఈ అరుదైన ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రూట్ రికార్డులకెక్కాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో అతడు ఈ ఫీట్ సాధించాడు. ప్రస్తుతం 35 ఏళ్ల జో రూట్, సచిన్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టడానికి మరో 1,921 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ .. టెస్టుల్లో 14,000 పరుగుల మైలురాయిని చేరాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రెండు పరుగులు చేయడం ద్వారా అతడు ఈ ఫీట్ సాధించాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన రెండో క్రికెటర్‌గా అతడు నిలిచాడు. ఈ క్రమంలోనే టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన వ్యక్తిగా ఉన్న సచిన్ టెండూల్కర్ రికార్డుకు రూట్ చేరువయ్యాడు. సుమారుగా మరో 1800o రన్స్ చేస్తే.. రెడ్ బాల్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌గా రూట్ అవతరిస్తాడు.టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌ల జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు తన



టెస్ట్ కెరీర్‌లో 15,921 పరుగులు సాధించాడు. సచిన్ 2010లో ఈ ఫీట్ సాధించాడు. అయితే ఈ రికార్డు ఎప్పటికీ చెరిగిపోదని అంతా భావించారు. టెస్ట్ క్రికెట్‌కు ఆసక్తి తగ్గుతున్న ప్రస్తుత రోజుల్లో సచిన్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుందనే విశ్లేషణలు వినిపించాయి. కానీ రెడ్ బాల్ క్రికెట్ అంటే ఆసక్తిచూపించే ఇంగ్లాండ్‌లో పుట్టిన జో రూట్.. ఈ ఫార్మాట్‌కు ప్రాణం పోస్తున్నాడు. పరుగుల వరద పారిస్తూ.. సచిన్ రికార్డును డేంజర్‌లో పెట్టాడు. 35 ఏళ్ల జో రూట్.. సచిన్ రికార్డు బద్దలు కొట్టేందుకు 1921 పరుగుల దూరంలో ఉన్నాడు.విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో 9230 పరుగులు సాధించాడు. కేన్ విలియమ్సన్ 9515 పరుగులు స్కోరు చేశాడు.

# స్పోర్ట్స్

## గంగూలీకి ప్రమోషన్..

### ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా పగ్గాలు..!



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కి ప్రమోషన్ లభించనుంది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్ పదవి దాదాను వరించనుంది. ప్రస్తుతం ఢిల్లీ ఫ్రాంచైజీకి డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సేవలందిస్తున్న గంగూలీ.. 2027 సీజన్‌లో హెడ్‌కోచ్ కానున్నాడు. తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న ఢిల్లీ వచ్చే ఎడిషన్‌కు కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకోవాలనుకోవడమే అందుకు కారణం. అయితే.. ఈ విషయాన్ని డీసీ యాజమాన్యం ధ్రువీకరించాల్సి ఉంది.ఐపీఎల్ 19వ సీజన్‌లో నిరాశపరిచిన ఢిల్లీ క్యాపిటల్స్ వచ్చే ఎడిషన్‌కు పక్కాగా సిద్ధమవ్వాలనుకుంటోంది. ఈక్రమంలోనే ఆటగాళ్లను మార్చడమే కాదు.. కోచింగ్ దళాన్ని పటిష్టం చేసుకోవాలని డీసీ భావిస్తోంది. అందుకని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కు బ్యాటింగ్ కోచ్ పదవి కట్టబెట్టనున్న ఢిల్లీ.. ప్రధాన కోచ్ హేమంగ్ బదౌని(ఎవమ్ఖఅస్త్ర దీుఎశీఅఱ)పై వేటు వేయనుంది.బదౌని స్థానంలో సౌరవ్ గంగూలీని హెడ్‌కోచ్‌గా తీసుకోవాలని యాజమాన్యం భావిస్తోందని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. ఎస్ఏ 20 లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ సిస్టర్ ఫ్రాంచైజీ ప్రిటోరియా క్యాపిటల్స్(ూతీవ్శీతీఖ ఝుజూఖ్ఝశ్రీం)కు కోచ్‌గా వ్యవహరించిన అనుభవం దాదాకు ఉంది. దాంతో, ఐపీఎల్‌లోనూ గంగూలీకి జట్టును సానబెట్టే బాధ్యత ఇవ్వాలని జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ భావిస్తోంది.

# సోషియో ఫాంటసీగా నాగబంధం

## -ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం




యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకె స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్ మరియు అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 03న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా ఇంటి బంగారం

# ఓపెనింగ్ కలెక్షన్స్ అదుర్స్




సమంత ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' థియేటర్లలో సాలిడ్ ఓపెనింగ్ సాధించింది. ట్రేడ్ వర్గాల ప్రకారం ఈ చిత్రం తొలిరోజు భారతదేశంలో రూ.5.35 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఇండియా గ్రాస్ కలెక్షన్ సుమారు రూ.6.20 కోట్లుగా నమోదుకాగా. దేశవ్యాప్తంగా 2,658 షోలలో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి మరో రూ.4.50 కోట్ల గ్రాస్ రావడంతో తొలిరోజు వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ.10.70 కోట్లకు చేరింది. రిజియన్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.4.75 కోట్ల గ్రాస్‌తో టాప్‌లో నిలిచాయి. కర్ణాటకలో రూ.90 లక్షలు, తమిళనాడులో రూ.38 లక్షల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. తెలుగు 2ఆ వెర్షన్‌కు ఆక్యుపెన్సీ రోజంతా పెరుగుతూ వచ్చింది. ఉదయం షోలకు 26.15 శాతం ఉన్న ఆక్యుపెన్సీ, రాత్రి షోలకు 51.38 శాతానికి చేరింది. ప్రీమియం తెలుగు ఇఖఎఖి ఫార్మాట్‌కు 96 శాతం ఓవరాల్ ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో దాదాపు హౌస్‌ఫుల్స్ పడగా, రాత్రి షోలకు 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. 'ఖుషి' 2023 తర్వాత సమంత తెలుగు సినిమాలో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఇదే కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుష, శ్రీముఖి,శ్రీలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు.

# ఓటీటీలోకి అర్జున్ బ్లాస్ మూవీ




చాలా రోజుల తర్వాత అర్జున్ తన యాక్షన్‌తో మెప్పించిన చిత్రం 'బ్లాస్ట్'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జూన్ 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వెల్లడించింది. కొన్ని రోజులుగా దీని ఓటీటీ తేదీపై వార్తలు వస్తున్నప్పటికీ నేడు నెట్‌ఫ్లిక్స్ అధికారిక తేదీని వెల్లడించింది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రీతీ ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం తదితరులు నటించారు.

# సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన 'ఫంకీ' నటి.. కారణం ఇదే!



ప్రముఖ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. శరీరానికి ఎలా విశ్రాంతి అవసరమో మనసుకు కూడా అలాంటి బ్రేక్ కావాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులకు వెల్లడించింది. కొంతకాలం స్క్రీన్‌కు దూరంగా ఉంటూ నిజ జీవితంతో మమేకం కావాలని, తనతో తాను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ఈ విషయంపై కయాదు ఇన్‌స్టాలో పోస్ట్ పెడుతూ.. "సోషల్ మీడియా నుంచి చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు మనం శరీరానికి ఇచ్చే విశ్రాంతి మనసుకు కూడా అవసరం. నేను కాస్త నెమ్మదించి, డిస్‌కనెక్ట్ అవ్వాలని, స్క్రీన్‌కు అవతల ఉన్న జీవితంతో, నాతో నేను ఎక్కువ సమయం గడపాలని భావిస్తున్నాను" అని రాశారు. ఇన్నిరోజులు నాకు మద్దతుగా నిలిచి, ప్రోత్సహించిన, దయ చూపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రేమ, సందేశాలు నాకు ఎంతో విలువైనవి. నేను కొంతకాలం సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను, కానీ ఏవైనా ముఖ్యమైన అప్‌డేట్స్ ఉంటే నా టీమ్ ఈ ఖాతా ద్వారా పంచుకుంటుంది. అందరూ సంతోషం, దయతో ఉండాలని కోరుకుంటున్నాను. త్వరలో కలుద్దాం అని పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే ఫంకీతో అలరించిన ఈ భామ తెలుగులో నాని సరసన ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తుంది. ఇదే కాకుండా దర్శకుడు మరియప్పన్ చిన్న తెరకెక్కిస్తున్న తమిళ్ హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమెకు జోడీగా నటుడు, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో టీఎం కార్తీక్, కుమార్ నటరాజన్, లొల్లు సభ మారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు.

# కాక్‌టెయిల్ 2 కుటుంబ కథా చిత్రం



షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా లెస్బియన్ లవ్‌స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కూడా కృతిసనన్ తాజాగా ఖండించారు. ఈ చిత్రం ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే ఓ ఎమోషనల్ డ్రామా అని చెప్పారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు రూ.13 కోట్లు వసూలుచేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ వీకెండ్ కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com